అడల్ట్స్ ఓన్లీ కథ! A


# పున్నమి అంకితం

## ప్రతాప వెంకట సుబ్బారాయుడు

రాత్రి ఎనిమిది గంటలు.

మల్లెలు, పండువెన్నెల పోటీ పడుతున్నాయి.

తెల్లచీరలో, వెల్లువెత్తుతున్న కోరికల కెరటాల తాకిడికి వేడెక్కిపోతూ అరేబియన్ గుర్రంలా ఆత్రంగా ఎదురు



చూస్తోంది సందీప్తి.

ఎదురు చూపులో క్షణాలు... నిముషాలై... గంటలై భారంగా దొర్లుతున్నాయి.

రోజూ సాయంత్రం ఆరుకాగానే మల్లెపూలతో రెక్కలు తొడుక్కున్న మన్మధునిలా ఎదుటవాలే శ్రీధనుష్ పున్నమినాడు మాత్రం ఆలస్యంగా వస్తాడు. పెళ్లయిన సంవత్సరం నుండి చూస్తోంది. పొరబాటున కూడా పున్నమినాడు తొందరగా రాడు. మొదట్లో అంతగా సీరియస్‌గా తీసుకోలేదు. రాన్రాను పున్నమినాడే ఎందుకలా ఆలస్యంగా వస్తున్నాడన్న అనుమానంతో నిలదీసింది.

ఏవేవో కారణాలు చెప్పాడు.

తనూ గట్టిగా పట్టించుకోదల్చుకోలేదు.

కొత్తగా పెళ్ళయింది. కోరికలకి కళ్ళాలు లేని రోజులు. అందుకే సీరియస్‌గా తీసుకోలేదు.

కొత్తగా పెళ్ళయిన జంటలకి పున్నమి అంటే పండగ.

చుట్టూ తెల్లని చల్లని వెన్నెల పరుచుకుని వుంటే, నైట్ క్వీన్ పరిమళం నాసికలోంచి లోపలికి ప్రవేశించి నరనరాన్ని ఉత్తేజితం చేస్తూ... మదన కదన రంగానికి సిద్ధం కమ్మని ప్రేరేపిస్తుంటే- స్పర్శ... ఆలింగన... చుంబనాది కార్యక్రమాల్తో ప్రారంభించి మెల్లమెల్లగా ఆమెలో అతను ఐక్యమైపోవడం ప్రకృతి కార్యమైనా, అనుభవైక వేద్యమైన రసరమ్యానుభూతి. ఆ తృప్తి అనిర్వచనీయం. మాటల్లో చెప్పలేని, అక్షరాల్లో పెట్టలేని మధురానుభూతి అది.

అలాంటిది పున్నమినాటి ఆనందానుభూతికి తనెందుకు దూరం చేస్తున్నాడు. మిగిలిన రోజుల్లో వాత్స్యాయన కామసూత్రాల్ని ఔపోసన పట్టిన మదనుడిలా కదంతొక్కి, శృంగార రసామృతాన్ని సంతృప్తిగా గ్రోలేలా చేసే శ్రీధనుష్ పున్నమినాడు మాత్రం స్తబ్దంగా వుండిపోవడానికి కారణమేమిటి?

పావు తక్కువ పన్నెండు గంటలు.

టాంక్‌బండ్ విగ్రహాల మధ్య వున్న పచ్చగడ్డి మీద కూర్చుని వున్నాడు శ్రీధనుష్. అతని మనసంతా కకావికలంగా వుంది.

తన గురించి సందీప్తి ఏమనుకుంటోందో? ఇవాళ కాకపోయినా రేపయినా తను కారణం చెప్పాల్సిందే. తమమధ్య ఎటువంటి పొరపొచ్చాలు రాకూడదనుకుంటే, తాత్సారం చేయకుండా నిజం చెప్పడమే మంచిది. ఎప్పటికైనా చెప్పాల్సిందే. దాన్ని ఎంత త్వరగా చెబితే అంతమంచిది.

కానీ చెప్పడమెలా? అన్నదే అతని మెదడుని తొలిచేస్తున్న సమస్య.

చెబితే సమస్య మరింత జటిలం అవవచ్చు.

అవుతుంది కూడా, సమస్య అలాంటిది.

కానీ ఇలా దొంగలా ఎన్ని పున్నములు తప్పించుకుని తిరగగలడు?

అతని బుర్ర వేడెక్కిపోతోంది.

అతనికి కొద్ది దూరంలో కూర్చున్న ఆఖరి ప్రేమికుల జంట కూడా వెళ్ళిపోతున్నారు.

ఇంట్లో తన కోసం ముస్తాబు చేసుకుని ఎదురు చూస్తుండే సందీప్తి గుర్తొచ్చింది.

మళ్ళీ అతని మనసులో చేదు నిండింది.

గతం గుర్తొచ్చింది.

చదువునే రోజుల్లో బేచిలర్‌గా ఒక ఇంట్లో అద్దెకుండేవాడు.

ఆ ఇంటి ఓనర్ కామేశ్వర్రావుకి

చదువుకునే వాళ్ళంటే చాలా ఇష్టం.

ఎందుకంటే- ఆయన చిన్నప్పుడు చదువుకోవాలనుకున్నా, స్థితిగతులు చదువుకి దూరంగా వుండేలా చేశాయి. అనేక వ్యాపారాలు చేసి ఇప్పుడో స్థాయికి చేరాడు.

ఒక ఆదివారం రూమ్ కోసం వెదుకుతున్న శ్రీధనుష్ బయట కుర్చీలో కూర్చున్న కామేశ్వరరావుని అడిగాడు ''రూములేమన్నా ఖాళీగా వున్నాయా?'' అని.

'బేచిలర్స్‌కి అద్దెకి ఇవ్వమయ్యా' అని వచ్చే సమాధానానికి ముందే ప్రిపేరయివున్నాడు.

కానీ ఆశ్చర్యంగా ఆయన ''నీ చేతుల్లో వున్నది నీ సర్టిఫికెట్స్ ఫైలేనా '' అని అడిగాడు.

అవునన్నాడు.

ఆయన దాన్ని తీసుకుని చూసి ''మెరిట్ స్టూడెంట్‌వన్నమాట! పైగా ఎకనమికల్లీ బేక్‌వర్డ్ ఫామ్లీ నుండి వచ్చావు. తప్పుడు పన్లేవీ నువ్వు చేయవన్నది నీపై నాకేర్పడిన నమ్మకం. పై గదిలో మంచిరోజు చూసి జాయినయిపో. చక్కగా చదువుకో. పై చదువులు చదవాలన్నా, డబ్బుకేమయినా ఇబ్బంది కలిగినా అడగడానికి మొహమాట పడొద్దు. నేను చదువుకోలేకపోయాను. అందుకే చదువుకునే వాళ్ళంటే నాకు అభిమానం'' అన్నారు.

తర్వాతి రోజే ఆ గదిలోకి మారిపోయాడు.

మొదట్నుంచి చెడు స్నేహాలకి అలవాట్లకి దూరంగా వుండేవాడు. దృష్టిని చదువుమీదే నిలిపేవాడు.

చాలా కాలానికి కామేశ్వర్రావుకి అపరంజి బొమ్మలాంటి మెరుపుతీగ కూతురొకటుందని తెలిసింది. అదీ కాకతాళీయంగా, ఎప్పుడూ తలొంచుకుని తిరిగే తనకి దగ్గరలో సంపెంగపూల వాసన, హాయైన అనుభూతి కలగడంతో ఒక్కసారి తలెత్తి సంభ్రమాశ్చర్యాలకి లోనయ్యాడు.

అప్సరసల గురించి చందమామ పుస్తకాల్లో చదివాడు. శృంగార నాయికల వర్ణనలని అనేక రచనల్లో చదివాడు. కాని అవేవీ ఈమెకి సరిపోవనిపించింది.

సృష్టిలో కొన్ని అసాధ్యాలు వుంటాయి. అందులో ఆ అందాన్ని వర్ణించడమొకటి.

కొద్ది క్షణాల తర్వాత అతి బలవంతంగా మనసుని శరీరాన్నీ స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు.

కామేశ్వర్రావుగారు తనమీద పెంచుకున్న నమ్మకం కళ్ళు దించుకునేలా, ఇల్లిచ్చి ఏ సహాయం కావాల్సొచ్చినా చేస్తానన్న ఆయన మంచి మనసు ముందడుగు వేసేలా చేసింది.

ఆమె పేరు అపర్ణని మాత్రం తెలుసుకున్నాడు.

ఆ తర్వాత చదువు మీద దృష్టి నిలపడం కష్టమయిపోయింది. ఇహ అక్కడుంటే అటు చదువుపోతుంది, తన మీద వున్న నమ్మకమూ సడలిపోతుంది. అందుకే ఆ రూమ్ ఖాళీ చేసేద్దామనుకున్నాడు.

ఆ విషయం చెప్పేలోగానే కామేశ్వర్రావుగార్ని ఒకసారి కలవమని కబురొచ్చింది.

'విషయమేంటో?' అని రకరకాలుగా ఆలోచించుకుంటూ వాళ్ళింట్లోకెళ్ళాడు.

''రావయ్యా శ్రీ. నీతో కొద్దిగా మాట్లాడాలి. ఎప్పటి నుండో అనుకుంటున్నాను. ఇన్నాళ్ళకి కుదిరింది. నిన్ను బాగా పరిశీలించానోయ్. నువ్వు మాకు బాగా నచ్చావు. నీ ప్రవర్తన, వినయ విధేయతలు, కష్టపడి పైకి రావాలనే తత్వం అన్నీ... అన్నీ నాకు నచ్చాయి. అందుకే ఈ నిర్ణయానికి వచ్చాను. నీకిష్టమయితే... మీ పెద్దవాళ్ళు ఒప్పుకుంటే మా అమ్మాయిని నీకి చ్చేద్దామనుకుంటున్నాను'' అన్నారు.

శ్రీధనుష్‌కి ఒక్కసారి 'కలయో.. నిజమో.. లేక వైష్ణవ మాయయో' అన్న అనుమానం కలిగింది. అడక్కుండానే దేవుడు కామేశ్వర్రావు రూపంలో వరం ఇస్తున్నట్టనిపించింది.

ఆ తర్వాత పెద్దవాళ్ళ సమక్షంలో సంప్రదింపులు... ఇచ్చి పుచ్చుకోవడాలు, ముహూర్త నిర్ణయాలు జరిగిపోయాయి.

వాళ్ళిద్దరి పేర్ల క్రింద ముహూర్తం మాత్రం ఎనిమిది నెలల తర్వాత మాత్రమే వుందని పురోహితుడు అనడంతో ''పోన్లెండి అప్పటి దాకా పిల్లలు హద్దులు దాటకుండా ప్రేమించుకుంటారు. అదో మధురానుభూతి'' అని పెద్దగా నవ్వేశాడు కామేశ్వర్రావుగారు.

అప్పటి నుండి వాళ్ళిద్దరూ పెళ్ళి కాకుండానే చిలకాగోరింకల్లా తిరగసాగారు.

అపర్ణకి పున్నమి అంటే పంచప్రాణాలు.

పౌర్ణమి రోజున డాబా మీద కూర్చుని చంద్రుని వంక తదేకంగా చూస్తూ ''శ్రీ... నాకు చిన్నప్పటి నుండి పున్నమంటే ప్రాణం. చూడు జగతిపై ఆ చంద్రుడు వెన్నెల ఎలా వెదజల్లుతున్నాడో. సృష్టిలో అందాలన్నీ ఒక ఎత్తు, పున్నమి ఒక ఎత్తు. మల్లెల సౌరభాన్ని చల్లని సమీరం మంద్రంగా మోసుకొస్తుంటే ఒళ్ళంతా పులకించిపోవటం లేదూ. చిన్నప్పటి నుండి చంద్రునితో మన బంధం పెనవేసుకుని వుంటుంది. చంద్రుణ్ని చూపిస్తూ గోరు ముద్దలు తినిపిస్తున్నప్పటి నుండి, మనసుకి నచ్చిన మగాడిని మనువాడి తనువును సమర్పిస్తున్నంత వరకు ఎన్నో ఎన్నెన్నో మధురానుభూతులకి సాక్షీభూతమా చంద్రుడు.

''మన పెళ్ళయ్యాక మొదటి రాత్రి మాత్రం పౌర్ణమి అయి వుండాలి. పౌర్ణమి నాది, నాది మాత్రమే కావాలి.'' అతని గుండెల మీద పడుకుని ''అగ్ని సాక్షిగా పెళ్ళాడే మనం చంద్రుని సాక్షిగా ఏకమవుదాం... సరేనా'' అంది.


ఆమెని దగ్గరకి తీసుకుని నుదుటిపై చుంబించి.. ''ఈరోజు చెబుతున్నా నా ప్రియురాలికి నేను తాజ్‌మహల్‌ని ఇవ్వలేను కానీ.. పున్నమిని రాసిస్తున్నాను. నాకు పున్నమి అంటే నువ్వు- అంతే!'' అన్నాడు.

తర్వాత పెళ్ళి రెండు రోజులుందనగా రోడ్డు దాటుతున్న అపర్ణని లారీ గుద్దేసింది.

ఆమె జ్ఞాపకాలు అతన్ని చాలా కాలం ఈ లోకంలో లేకుండా చేశాయి.

దాదాపు పిచ్చివాడయిపోయాడు. అతన్ని మళ్ళీ మామూలు మనిషిని చేసేందుకు అందరికన్నా ఎక్కువగా

"మన పెళ్ళయ్యాక మొదటి రాత్రి మాత్రం పౌర్ణమి అయి వుండాలి. పౌర్ణమి నాది, నాది మాత్రమే కావాలి." అతని గుండెల మీద పడుకుని "అగ్ని సాక్షిగా పెళ్ళాడే మనం చంద్రుని సాక్షిగా ఏకమవుదాం... సరేనా" అంది. ఆమెని దగ్గరకి తీసుకుని నుదుటిపై చుంబించి.. "ఈరోజు చెబుతున్నా నా ప్రియురాలికి నేను తాజ్‌మహల్‌ని ఇవ్వలేను కానీ..పున్నమిని రాసిస్తున్నాను. నాకు పున్నమి అంటే నువ్వు- అంతే!" అన్నాడు.



# అనువుకానిచోట...

జనరల్ పెర్షింగ్ నిజమైన గొప్ప సైనికాధికారి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో యూరప్‌లోని అమెరికన్ ఎక్స్‌పిడిషనరీ దళాలకు అతడు సర్వ సైన్యాధిపతి. యుద్ధానంతరం అతడు యునైటెడ్ స్టేట్స్ సైనిక దళాలకు జనరల్‌గా నియమించబడ్డాడు. ఒక అమెరికన్ సైనికాధికారికి ఎన్నడూ లభించని అత్యున్నత పదవి ఇది.

ఒక రోజున 'జనరల్ పెర్షింగ్' వెస్ట్ పాయింట్ దగ్గరున్న మిలటరీ అకాడమీ గ్రౌండ్స్‌లో వాకింగ్‌కి వెళ్ళాడు. దారి వెంట కులాసాగా సిగరెట్ త్రాగుతూ నడుస్తున్నాడు. అతనికి దగ్గరలోనే ఇద్దరు కేడెట్లు (సైనిక విద్యార్థులు) కంచెను కత్తిరించి సరిచేస్తున్నారు. వీరిలో ఒకడు అకాడమీలో కొత్తగా చేరినవాడు. అతడు 'పెర్షింగ్'ను చూడగానే అతని దగ్గరకు వెళ్ళి ఒక సిగరెట్ ఇవ్వమని అడిగాడు. వెంటనే 'పెర్షింగ్' అతనికి సిగరెట్ ఇచ్చి, దాన్ని వెలిగించాడు కూడా. ఆ యువకుడు ధన్యవాదాలు చెప్పి తను పని చేస్తున్న కంచె దగ్గరకు తిరిగి వెళ్ళిపోయాడు. అక్కడ అతని తోటి విద్యార్థి భయభ్రాంతుడై నిలబడి వున్నాడు. ''ఆయన ఎవరో నీకు తెలుసా? ఆయనే జనరల్ పెర్షింగ్ '' అన్నాడు. అప్పుడీ యువకుడు ఆశ్చర్యంతో విభ్రాంతి చెంది, వెంటనే సిగరెట్‌ని క్రింద పడేసి, పెర్షింగ్‌ను కలుసుకునేందుకు పరుగుతీసాడు. ఆయన్ని కలుసుకుని ఇలా చెప్పాడు. ''సార్... నేను చేసినదానికి చాలా విచారిస్తున్నాను. ఈ చోటుకు నేను కొత్తవాడిని. అన్ని యూనిఫారాలు నాకు ఒకే విధంగా కనిపిస్తాయి. అయామ్ వెరీ సారీ. ఏది ఏమైనా నా అసభ్యప్రవర్తనకు నేను క్షమార్పణ కోరుకుంటున్నాను.''

జనరల్ పెర్షింగ్ అతన్ని వెన్నుతట్టి చెప్పాడు. ''ఏమీ సర్వాలేదు బాబూ! ఇప్పుడేవీ కొంప మునిగిపోలేదు.'' అని ఆ తర్వాత కొంటె నవ్వుతో మిణుకుమిణుకుమనే కళ్ళతో పెర్షింగ్ ఇలా అన్నాడు. ''నీవేమి అనుకోకపోతే... నీకొక చిన్న సలహా ఇస్తాను. ఈ విధంగా సెకండ్ లెఫ్టినెంట్ దగ్గర మాత్రం ఎప్పుడూ చెయ్యవద్దు..'' ఆ మాటల్లోని చురక, హాస్యం రెండూ అర్థమైన ఆ విద్యార్థి జవాబు చెప్పలేని స్థితిలో తలదించుకున్నాడు.

**–జి.ఎస్.**

కామేశ్వర్రావుగారే కష్టపడ్డారు. అంతేకాదు. సందీప్తితో పెళ్ళికి ఒప్పించింది కూడా ఆయనే.

క్రమంగా శ్రీధనుష్‌లో మార్పు వచ్చింది కాని పౌర్ణమి వచ్చిందంటే నిండువున్నమి చంద్రుడిలో నవ్వుతున్న అపర్ణ ముఖమే కనిపించేది. పైగా పున్నమిని అపర్ణకి అంకితమిచ్చాడు. ఆమెని తల్చుకున్నప్పుడల్లా మనసుకైన గాయం రేగుతుంది. కళ్ళు కన్నీళ్ళ చెలములవుతాయి.

ఈ విషయాలన్నీ సందీప్తికి ఎలా చెప్పడం?

టైము చూశాడు.

పన్నెండున్నర చూపించింది.

'అమ్మో! చాలా ఆలస్యమయింది' అనుకుని లేచి బైక్‌స్టార్ట్ చేసి ఇంటికి బయల్దేరాడు.

తలుపు కొట్టగానే తీసిన సందీప్తిని చూడగానే అర్థమయింది, ఆమె ఎంత బాధపడిందో.

''సారీ సందీప్తీ, అర్జెంట్ మీటింగ్ ఒకటుంటే అటెండవ్వాల్సి వచ్చింది'' చెప్పాడు.

ఆమె రెట్టించలేదు. అది అబద్ధమని ఆమెకి తెలుసు. కాని నిజాన్ని రాబట్టే పద్ధతి తెలిసే వరకు ఓపిక పట్టాలనుకుంది.

ఒకరోజు ఆ జంటని చూడడానికి కామేశ్వరరావుగారు వచ్చారు.

పౌర్ణమి విషయం ఆయన దగ్గర కదిపితే మంచిదనుకుంది. ఎందుకంటే శ్రీధనుష్ గురించి అతని తల్లిదండ్రులకన్నా కామేశ్వర్రావ్‌గారికే ఎక్కువగా తెలుసు. అందుకే ఆయన దగ్గర ఆ విషయం మెల్లగా ప్రస్తావించింది.

ఆయనకి వెంటనే అపర్ణ గుర్తుకు వచ్చింది.

మనసు మూగబోయి కన్నీటిగా ధారలు కట్టింది.

కళ్ళు తుడుచుకుని ''అదా! అతని ప్రాణ స్నేహితుడొకడు రోడ్డు ప్రమాదంలో సరిగ్గా పున్నమి రోజున అతని కంటెదురుగా చనిపోయాడు. స్నేహితుడు అలా పోవడంతో షాకయి చాలా కాలం ఈ లోకంలో లేడు. ఇప్పటికీ పౌర్ణమినాడు ఆ స్నేహితుడి జ్ఞాపకాల్లో గడిపేస్తాడు. నువ్వు బాధపడకు. నేను అతనితో మాట్లాడతాను'' అని అక్కడ నుంచి నేరుగా ఆఫీసుకి వెళ్ళి శ్రీధనుష్‌ని కలిసి–''చూడు శ్రీ... నాకు మా అమ్మాయెంతో సందీప్తీ అంతే. నా కూతురి జ్ఞాపకాలతో నువ్వు మరో కూతురి మనసుని క్షోభకి గురిచెయ్యొద్దు. అంతేకాదు నీ ఈ ప్రవర్తన ముందు ముందు నీ వైవాహిక జీవితంలో పెనుతుపానుని సృష్టించవచ్చు. ఈ చేతులతో ఆశీర్వదించి మిమ్మల్ని కలిపిన నేను నీ చేతులు పట్టుకుని ప్రాధేయపడుతున్నాను. పున్నమినాడు నీ భార్యకి దగ్గరై నా కుతుర్ని మళ్ళీ నాకు కనియ్యి. ఈ జన్మకి నాకది చాలు'' కన్నీళ్ళతో అర్థించాడు.

శ్రీధనుష్ విచలితుడయ్యాడు.

పున్నమి చంద్రుని సాక్షిగా వెన్నెల రాత్రి ఆ జంట ఒకరిలో ఒకరు ఒరిగిపోతూ, కరిగిపోయారు. ఆ మధురానుభూతుల పంటగా పున్నమిరోజున మళ్ళీ అపర్ణ ఆ ఇంట పుట్టింది.

★

